

# నవభూమి

## నల్లగొండ అనుబంధం

04 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### నులి పురుగుల నివారణకు అల్బెండజోల్

# మాత్రలు వాడాలి



**కోదాడ ఫిబ్రవరి 3 నవభూమి** నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కలక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న అన్ని స్కూల్స్, సంక్షేమ హాస్టళ్లలలో మాత్రలు వేయించాలి. తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,0,1560 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు. 1 సం పిల్లలకు1/2( ఆఫ్ టాబ్లెట్) 2నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త హీనతను గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిఇఓ అశోక్, డి డబ్ల్యూ నరసింహారావు ,ఏంటి ఈ పి డాక్టర్ నజియా, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కోదాడ జయమనోరి, డి ఎస్ సి డి ఓ కే లత, ఇండస్ట్రియల్ సీతారాం, పిడి మెప్మా రేణుక, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి హుజూర్నగర్, రమాదేవి కోదాడ, యాకుబ్ పాషా నేరేడుచర్ల, కమిషనర్లు పాల్గొన్నారు.

### పెరిగిన వేతనం బకాయిలు

# వెంటనే ఇవ్వాలి

**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 3:-** పెరిగిన వేతన బకాయలు వెంటనే ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. వీరికి ట్రాప్రా సంఘం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం 2021 లో కార్మికులకు వేతనం పెంచిందని తెలిపారు. అప్పటి నుంచి జూన్ 2023 వరకు పెంచిన వేతనం ఇవ్వలేదని వెంటనే పెండింగ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, దుస్తులు, టవల్స్, కొబ్బరి నూనె, చెప్పులు, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మికులకుల దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, సీహెచ్.వెంకన్న, ట్రాప్రా జిల్లా నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ, వాడపల్లి రమేష్, లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్మికులు మోహన్ నాయక్, అబ్రహం, కళావతి, వెంకన్న, లింగయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




### దొరికిన గురుకుల

# ఆరుగురు విద్యార్థులు

◆ 10 గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు



**కోదాడ ఫిబ్రవరి 3 నవభూమి** కనపడకుండా పోయిన ఆరుగురు గురుకుల విద్యార్థులను కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. కోదాడ మండలం దొరకుంట ఆవాస గ్రామమైన నెమలిపురి ఎస్సీ బాలురు గురుకుల పాఠశాల నుండి పదవ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని పాఠశాల నిర్వహకులు ఆదివారం రాత్రి పోలీసులకు సమాచారం అందించారు. పాఠశాలకు చేరుకున్న రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తోటి విద్యార్థుల నుండి ఉపాధ్యాయుల నుండి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాత్రి నుండి పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించడంతో, విజయవాడ రైల్వే స్టేషన్ లో ఉన్నారని సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు సమాచారం అందిన నేపథ్యంలో చేరుకొని ఆరుగురు విద్యార్థులను పట్టుకొని స్టేషన్కు తీసుకువచ్చారు. విద్యార్థులు గురుకుల పాఠశాలలో ఇటీవల వీడ్కోలు పార్టీ నిర్వహించారని దానిలో గొడవ జరగడంతో ఆదివారం నాడు ప్రిన్సిపాల్ ఝాన్సీ వారినీ హెచ్చరించడంతో విద్యార్థులు వెళ్లిపోయినారు అని పలువురు చర్చించుకుంటున్నారు. పూర్తిస్థాయిలో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లుగా ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు పాఠశాల నుండి వెళ్లిపోవడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లుగా తెలిపారు...ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నాం...ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నాం...ప్రిన్సిపల్ ఝాన్సీ ..హాస్టల్లో ఉండేటటువంటి విద్యార్థులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూనే ఉన్నాం. ఎవరిని మందలించలేదు. ఆరుగురు విద్యార్థులు అనుకొని బయటకు వెళ్లారు. వారు వెళ్ళిన దగ్గర నుంచి పోలీస్ కంప్లైంట్ చేసి పోలీసుల సహకారంతోటి అన్నిచోట్ల వెతుకుతూనే ఉన్నాం. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు విజయవాడలో ఉన్నారని తెలియడంతో పోలీసుల సహాయంతో వారిని అక్కడి నుంచి తీసుకొని వచ్చాం. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు.



# వస్త్ర వ్యాపారంలో రాణించాలి

### భద్రకాళి టెక్స్ టైల్స్ ప్రారంభం

### మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు







**కోదాడ ఫిబ్రవరి 3 నవభూమి** వస్త్ర వ్యాపారంలో రాణించాలి అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై శాంసంగ్ ప్లాజా పక్కన ఏర్పాటు చేసిన భద్రకాళి టెక్స్ టైల్స్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రోప్రైటర్లు రామడుగు శ్రీనివాసరావు, రామినేని భాస్కరరావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో సరసమైన ధరలకే బ్రాండెడ్ వస్త్రాలను అమ్ముతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెంపటి మధు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది

### సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్

**కోదాడ ఫిబ్రవరి 3 నవభూమి** క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది అని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 4 అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ గంటా నాగమణి, డాక్టర్ జూకూరి సంజవ్ కుమార్ తో కలిసి న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి ముదరకముందే ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందని తెలిపారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ల గురించి వివరించారు. పురుషుల్లో ధూమపానం, మద్యపానం, పొగాకు, మత్తుపదార్థాలు వాడటం వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్ల వలన క్యాన్సర్ మహమ్మారి సోకుతుందన్నారు. సరైన జీవనశైలితో జీవన విధానంలో మార్పులతో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కె.వి చలం,దొడ్డ శ్రీధర్, మురళి, మోష, దావీద్, మంద వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలలో ఘనంగా లక్ష బిల్వార్చన

◆ లక్ష బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం మార్కండేయ స్వామి 48వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శివ పంచాయతన యజ్ఞం, సీతారామచంద్ర స్వామి పూజ హనుమాన్ అభిషేకం నవగ్రహ పూజా కార్యక్రమాలను మాజీ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, అనంతరం శివుడికి అత్యంత అత్యంత ప్రీతిపదమైన బిలవాలతో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని సిల్క్ యారన్ వర్తక సంఘం , పాండురంగ స్వామి భజన మండలి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులంతా సామూహికంగా లక్ష బిల్వాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో చైర్మన్ సీతా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, యారం సంగం అధ్యక్షుడు సురపల్లి రవి,టై అండ్ డై ప్రధాన కార్యదర్శి నరసింహ, పాండురంగ స్వామి భజన మండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రాల నరసింహ పుప్పాల నాగేశ్వర్, ఆలయధర్మకర్తలు చిక్క వెంకటేష్ ,వనం కృష్ణ , అటిపాముల నాగేష్, జిట్ట చంద్రమౌళి, పెండంపాండు, మెరుగు యతినందం, నక్క రామచంద్రం, బడుగు బలమని ,గుండు జయలక్ష్మి, దొరక పద్మావతి పుట్టబత్తిని శిరీష ,దేవాలయ ప్రధానఅర్చకులు దోరనాల కృష్ణ , అర్చక సలహాదారులు రుద్ర పాండురంగ శాస్త్రి, దేవాలయ అర్చకులు మహేశ్వరం ప్రసాద్, బొమ్మ పాండు ,మేకల నరేందర్ తదితరులు ఉన్నారు

### సబ్ కలెక్టరేట్లో తమ పని

# ఏ సెక్షన్‌లో ఉంటుందో

◆ తెలుసుకునే సమాచార జాబ్ చార్ట్ బోర్డు




**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 3:–** మిర్యాలగూడ డివిజన్ ప్రజలకు సబ్ కలెక్టరేట్ లో ఏ సెక్షన్ లో ఎవరు ఏ పని చేస్తారో తెలియ జేసే సమాచార, జాబ్ చార్ట్ ను బోర్డును ప్రవేశద్వారం వద్ద ఏర్పాటు చేశారు. కార్యాలయంలో పరిపాలన అధికారి ఉంటారని, ఎ సెక్షన్ లో ఎస్టాబ్లిష్మెంట్, మేజిస్ట్రియల్ విచారణ, సెక్షన్ బి లో అకౌంట్స్, పే బిల్లు, సిఎం ఆర్ఎఫ్, స్టాంప్ డ్యూటీ రీఫండ్, సి సెక్షన్ లో కోర్టు కేసులు భూ సేకరణ కాకుండా ఎస్సీ, ఎస్టీ కమిషన్, లోకాయుక్త, డి %డ% ఇ సెక్షన్స్ లో అటవీ హక్కులు, భూ భారతి, ప్రజావాణి ఫిర్యాదులు, సమాచార హక్కు చట్టం, ఎఫ్ సెక్షన్ లో ప్రభుత్వ, సీలింగ్, నీటిపారుదల, ఇనామ్, వక్ఫ్, దేవాదాయ, భూదాన్ భూములు, మైనింగ్, ఇసుక, వాల్టా చట్టం ఆన్లైన్,జి సెక్షన్ లో భూ సేకరణ, భూ సేకరణ కేసులు, హెచ్ సెక్షన్లో అన్ని ఎన్నికలు, ఐ సెక్షన్ ఇన్వార్డ్, ఔట్ వార్డు, రికార్డు రూం, జె సెక్షన్ లో పౌర సరఫరాలు, వయో వృద్ధులు, ఆయుధాలు, ప్రేలుడు పదార్థాల చట్టం, పెట్రోలియం చట్టం, సినిమాటోగ్రఫీ చట్టం, ఆర్ఆర్బీ చట్టం, ఆర్ఆర్ చట్టం, ఎన్ఎఫ్బిఎస్, ఆపద్బంధు ధృవీకరణ పత్రాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, కె సెక్షన్ లో కుల, జనన, మరణ, నో ఎర్నింగ్, నో ప్రాపర్టీ ధృవీకరణ, షాదిముబారక్, కల్యాణలక్ష్మి, స్వాతంత్ర సమరయోధుల పెన్షన్, ప్రోటోకాల్, పండుగలు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సెక్షన్ లో సర్వే గురించి ఆఫ్ లైన్ దరఖాస్తులు, అప్పీల్, ఎంఎస్ఓ సెక్షన్ లో పంట కోతలు, పంట నష్ట పరిహారం, జనాభా గణన, హెచ్హెచ్పి సెక్షన్ లో కంప్యూటర్ల డాటా, నిర్వహణ ఉంటుందని కార్యాలయానికి వచ్చే ప్రజల సమాచార నిమిత్తం ఏర్పాటు చేశారు. రాత్రి వేళ కూడా చదివేందుకు లైటింగ్ ఏర్పాటు చేశారు. బోర్డు ఏర్పాటు అనంతరం సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పరిశీలించారు. అన్ని సెక్షన్లకు బోర్డులు ఏర్పాటు చేశారు.

# టిజి ఆల్ మేవా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా అష్రఫ్ అహ్మద్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 3:–** మిర్యాలగూడ జడ్పిహెచ్ఎస్ ఉర్దూ మీడియంలో పిఇటిగా పని చేస్తున్న మహమ్మద్ అష్రఫ్ అహ్మద్
తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ (టిజి ఆల్ మేవా) నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అహ్మద్, కోశాధికారిగా మహమ్మద్ రఫీక్ నియమించారు. పదవి కాలమ్ మూడు సంవత్సరాల కాలం పాటు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అష్రఫ్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా లోని అన్ని డివిజన్, మండ లాలలో ఆల్ మేవా కార్యవర్గాలను నియ మించి ఆల్ మే వాను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామ కానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షు లు ఫారుక్ హుస్సేన్‌కు రాష్ట్ర కార్య వర్గానికిఆయనకృతజ్ఞతలు తెలిపారు.



# మిర్యాలగూడలో అలుముకున్న మంచు పొగ

### కానరాని సూర్యుడు



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 3:–** మిర్యాలగూడ పట్టణంలో సోమవారం ఉదయం సూర్యోదయం అనంతరం మంచు పొగ అలుముకుంది. మంచు పొగ దట్టంగా అలుముకోవడంతో సూర్యుడు కనుమరుగయ్యాడు. సాధారణంగా సూర్యోదయం కంటే మంచు పడుతుంటది ఈ రోజు ఉదయం 6:50 నుండి 7:50 గంటల వరకు మంచు పొగ అలుముకుంది. 20 అడుగుల దూరంలోని మనుషులు, వాహనాలు కనపడనీ పరిస్థితి ఏర్పడింది. పట్టణం గుండా వెళ్లే నార్కట్ పల్లి – అద్దంకి రాష్ట్ర రహదారిపై వాహనాల హెడ్ లైట్లు మసక మసగ్గా కనిపించాయి. మంచు గంటన్నర తర్వాత తొలగిపోవడంతో వాహనదారులు ఊరట పొందారు.


# పోలీసు స్టేషన్‌లో తప్పి పోయిన బాలుడు



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 3:–** సుమారు 12 వయస్సు గల బాలుడు ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం రాయనిగూడెం స్టేజి వద్ద మిర్యాలగూడకు వస్తున్న ఆర్టిసి బస్సు ఎక్కి మిర్యాలగూడ బస్టాండ్లో దిగి ఎటువంటి వివరాలు తెలపకపోవడంతో ఆర్టీసీ సిబ్బంది మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తెలిపారు. బాలుడిని విచారించగా అతని పేరు పంపాపతి తండ్రి గోపాల్ అని మాత్రమే చెబుతున్నాడన్నారు. బాలుడి వివరాలు తెలిసిన వారు ఫోన్ 8712670150 సీఐ, 9966498185 ఎస్ఐల నంబర్లకు సంప్రదించాలని సీఐ పి.నాగార్జున తెలిపారు.

# పూజారి ద్విచక్ర వాహనాన్ని దొంగలించిన దుండగులు

**కోదాడ ఫిబ్రవరి 3 నవభూమి** కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామం లోని సాయి మందిర పూజారి సాయిశర్మ ద్విచక్ర వాహనం దొంగతనం జరిగిన సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సాయి శర్మ నల్లబండగూడెం గ్రామంలోని సాయి మందిరంలో పూజారిగా విధులు నిర్వహిస్తూ దేవాలయ ఆవరణలో మదిలో నివాసంస్తూ ఉన్నాడు. ఆదివారం రాత్రి ఇంటిముందు ద్విచక్ర వాహనాన్ని ఉంచి నిద్రపోయాడు తెల్లవారుజామున లేచేసరికి ద్విచక్ర వాహనం కనబడకుండా పోవడంతో ఆందోళన వ్యక్తం చేసి నల్లగొండ గూడెం క్రాస్ రోడ్ లోని సిసి ఫుటేజీని పరిశీలించారు. ఇద్దరు వ్యక్తులు సాయిబాబా టెంపుల్ నుండి ద్విచక్ర వాహనాన్ని కోరుకుంటూ వెళ్లడం గమనించారు దీనిపై రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.



# పురుగుల మందు తాగి ఉద్యోగి ఆత్మహత్యాయత్నం







**కోదాడ ఫిబ్రవరి 3 (నవభూమి ప్రతినిధి)** పురుగుల మందు తాగి ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నడిగూడెం మండల కేంద్రంలో సోమవారం జరిగింది. నడిగూడెం మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో స్టాఫ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బీరవెల్లి సుధాకర్ రెడ్డి సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో స్టాఫ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బీరవల్లి సుధాకర్ రెడ్డి చెప్పిన వివరాలు మేరకు తనను గత ఆరు నెలలుగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తనను విధి నిర్వహణలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నా డ్యూటీని నన్ను చేయనీయకుండా తనపై చేస్తున్న ఒత్తిడి వల్లనే తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు.మెరుగైన వైద్యం కొరకు బాధితుడిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.చైర్మన్ వివరణ: పిఎసిఎస్ కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్న సుధాకర్ రెడ్డి పై నేను ఎలాంటి ఒత్తిడి చేయలేదని, కావాలని తనపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

# డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నల్లగొండ జిల్లా ఆప్ అధ్యక్షుడు కుతుబుద్దీన్

**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 3:–** గత పది రోజులుగా ఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రచార కార్యక్రమంలో నల్లగొండ ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి.కుతుబుద్దీన్ పాల్గొన్నారు. అక్కడ ఉన్న తెలుగు ప్రజలను, స్థానికులను, పార్టీ కార్యక్రమాల గురించి, పార్టీ గురించి, ప్రజలకు అందిస్తున్న ప్రజా సేవల గురించి వివరించామన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఢిల్లీపై ఆంక్షలు విధిస్తూ, ప్రజలకు రావాల్సిన ప్రజా సంక్షేమ పథకాలను నిలిపివేస్తూ, ఇటు ప్రజలను, అటు ప్రభుత్వాన్ని దొబూచా లాడుతున్నటువంటి విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలిపారు. ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ పథకాలను, పనితీరుకు బ్రహ్మారథం పడుతున్నారనారు. నేటితో ప్రచార కార్యక్రమం ముగియటంతో సోమవారం తిరుగు ప్రయాణం చేసారు. డిల్లీలో ఆప్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



# ఢిల్లీ ఆదేశాలు పాటిస్తున్న మందకృష్ణ



**సూర్యాపేట నవభూమి, :** ఢిల్లీ పెద్దల నుంచి వస్తున్న ఆదేశాలను మంద కృష్ణమాదిగ రాష్ట్రంలో తూచా తప్పకుండా పాటిస్తూ, అన్నదమ్ముల్లాంటి మాదిగ, మాలల మధ్య చిచ్చుపెడుతున్నాడని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. పరువుహత్యకు గురైన వడ్లకొండ కృష్ణ భార్యను, కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి శనివారం పరామర్శించి, అనంతరం ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్నానని తనపై మంద కృష్ణమాదిగ వ్యాఖ్యలు చేశారని, రుజువులు చూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్ విసిరారు. రాజకీయ లబ్ధికోసమే దళితుల మధ్య ఎస్సీ వర్గీకరణ చిచ్చుపెడుతున్న మంద కృష్ణమాదిగను ప్రజలు నమ్మరన్నారు. వర్గీకరణ పేరుతో లబ్ధిపొందుతూ దళితులను మోసం చేస్తున్నాడని విమర్శించారు. బీజేపీకి అనుకూలంగా ఉన్న కృష్ణమాదిగ కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలన్నారు. మాలల ఉనికి, హక్కుల కోసం సింహగర్జన పెట్టుకున్న తమపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇదేవిధంగా ఇతర కులసంఘాలు సమావేశాలు పెట్టుకుంటే ఎందుకు ప్రశ్నించరన్నారు. దేశాన్ని దోచుకుంటున్న కేంద్రంపై పోరాటంలో ముందుండాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఎవరికీ అనుకూలం కాదన్నారు. పరువుహత్యకు గురైన కృష్ణ కుటుంబ సభ్యులకు ప్రజలంతా అండగా ఉంటారని, నిందితులను శిక్షించేలా చూస్తామన్నారు. రోజురోజుకూ దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణ కుటుంబానికి తామున్నామని దైర్యం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, నాయకులు పాల్గొన్నారు.

# పంటల బీమా ఏదీ?

**నల్లగొండ, నవభూమి, :** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకంపై ఒక నిర్ణయానికి రాలేక పోతోంది. కాంగ్రెస్ అ?ధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇప్పటి వరకు పంటల బీమాపై విధివిధానాలను ఖరారు చేయలేదు. గత వానాకాలం సీజన్ నుంచే పంటల బీమా పథకం అమలు చేస్తామని ప్రకటించినా, యాసంగి సీజన్ ప్రారంభమైనా ఇది అమలుకు నోచుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వ్యవసాయశాఖ అధికారులకు ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో ఈ సీజన్‌లో పథకం అమలు లేనట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పీఎంఎఫబీవైలో చేరడంతో పాటు పంటల బీమా కోసం రైతుల వాటా ప్రీమియం కూడా చెల్లిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే ఏడాదిగా ఈ పథకం అమలుకు విధివిధానాలు రూపొందించాలని ఆర్థిక గ్రామం యూనిట్‌గా వరి పంటకు పంటల బీమా పథకాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. అంటే 250ఎకరాలు ఒక యూనిట్‌గా తీసుకుంటారు. ఒక చిన్న గ్రామం లేదంటే తండాలో 50 ఎకరాల నుంచి 100 ఎకరాలు వరి ఉంటే పక్క గ్రామంలో వరి సేద్యాన్ని కలిపి 250 ఎకరాలను ఒక యూనిట్‌గా చేస్తారు. పత్తిని మాత్రం మండల యూనిట్‌గా తీసుకోనున్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ప్రధాని ఫసల్ బీమా యోజనతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకున్న పంటల బీమా అందుబాటులోకి తీసుకురావాలని కొంత మేర కసరత్తు చేసినా ఆ తరువాత దీన్ని పక్కనపెట్టింది. వాస్తవానికి గత వానాకాలంలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. టెండర్లను ఏకమొత్తంగా కాకుండా క్లస్టర్ల వారీగా పిలవాలని వ్యవసాయశాఖ నిర్ణయించినట్టు సమాచారం. పీఎంఎఫబీవై మార్గదర్శకాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకరానున్న నేపథ్యంలో ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి. అయితే టెండర్ల ప్రక్రియ పూర్తయితేనే నిధులపై స్పష్టత వస్తుంది. రాష్ట్రం వాటా చెల్లించిన తరువాతే కేంద్రం వాటా జమ చేస్తుంది. ఇక పంటల గుర్తింపు, దిగుబడి లెక్కింపునకు సాంకేతికతను వినియోగించుకోనుండగా అందుకోసం ప్రత్యేకంగా ఒక యాప్‌ను అందుబాటులోకి తీసుకరానున్నారు. అదే సమయంలో సాంకేతికతతో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా పంటలను గుర్తించనున్నారు. పంటల బీమా అమలులోకి వస్తే పంట నష్టపోయిన రైతులకు లబ్ధి చేకూరే అవకాశాలు ఉంటాయి. కానీ, ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఆ వైపుగా చర్యలు కానరావడం లేదు.

# ఘనంగా అవంతిపురం వెంకటేశ్వర కల్యాణోత్సవం

## పూజలు చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్









**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 3:-** మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీలో ప్రసిద్ధి గల శ్రీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం నిర్వహిస్తున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలసి స్వామి కళ్యాణం వీక్షించారు. కల్యాణోత్సవాన్ని పూజారులు రాధాకృష్ణ, రామానుజాచార్యులు, పరశురామశర్మ, గార్లపాటి భరత్ నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.శరత్ బాబు, కాంగ్రెస్ నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, కె.బసవయ్యగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ ప్రశాంత్, తుమ్మల రామశాస్త్రి, తుమ్మల సత్యనారాయణ, రత్నగిరిరావు, రమాకాంత్ బాబు, జె.శంకర్, శివకోటేశ్వరరావు, రాంబాబు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రి, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడిలలో అవకతవకల నివారణకు ముఖ కవళికల గుర్తింపునకై చిత్రీకరణ

## పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నాం.. పిఓ మమత







**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 3:-** సమగ్ర మహిళా శిశు సంక్షేమ పథకాల అమలులో లబ్ధి అడ్డ దారులు తొక్కకుండా పారదర్శకత కోసం రోజు వారిగా లబ్ధిదారుల ముఖ కవళికల గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) కెమెరాతో చిత్రీకరిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 2,093 కేంద్రాల్లో సుమారు 8,543 మంది గర్భిణీలు, 8,391 మంది బాలింతలు 84,217 బాలబాలికలు లబ్ధి పొందుతున్నారు. మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టులో మిర్యాలగూడ మండలంలో 111 అంగన్వాడిలు, పట్టణంలో 100, దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని దామరచర్ల, ఆదివిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి, త్రిపురారం మండలాల్లో 250 అంగన్వాడిలున్నాయి. పోషణ అభియాన్ ట్రాకర్ ప్రారంభంలోనే ప్రభుత్వం ప్రత్యేక సిమ్ కార్డుతో స్మార్ట్ ఫోన్లు అంగన్వాడి టీచర్లకు అందజేసింది. అంగన్వాడి కేంద్రాలకు రోజు వచ్చే పిల్లలు, గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం, భోజనం, గుడ్లు, పాలు, బాలామృతం అందించిన అనంతరం అంగన్వాడి టీచర్లు వారి ఫొటోలు తీసి ఐసిడిఎస్ ప్రాజెక్టు శాఖాధికారుల వాట్స్ యాప్ కు క్రమం తప్పకుండా లోడ్ చేస్తూన్నారు. పిల్లలకు అక్షరాభ్యాసంతో పాటు మెను ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం అందిస్తున్నారు. ముఖ కవళికలు తీసే కార్యక్రమం తమ ప్రాజెక్టు పరిధిలో పూర్తి స్థాయిలో జరుగుతుందని నిజమైన లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారనీ మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత వివరించారు.

# ఉరి వేసుకోని వ్యక్తి మృతి



**కోదాడ ఫిబ్రవరి 3 నవభూమి** ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకోని వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.. టౌన్ ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం కొండపల్లి జయంత్ (28) శిరీష ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆదివారం రాత్రి 12:30 గంటలకు త్రాగిన మైకంలో ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృత్యుడి భార్య శిరీష గమనించి చుట్టుపక్కల వారి సహాయంతో శవాన్ని కిందికి దింపారు. మృతుడి తల్లి గాయత్రి ఫిర్యాదు మేరకు కోదాడ టౌన్ ఎస్ఐ సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృత్యున్ని శవాన్ని బంధువులకు అప్పగించారు. ఈ సంఘటన స్థలాన్ని కోదాడ టౌన్ సిఐ రాము సందర్శించారు.

# ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగల మహా పడిపూజ







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 03** భూదాన్ పోచంపల్లి మండలంలోని దంతూరు గ్రామంలో సోమవారం మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ గృహంలో శివ గురు స్వామి సురవి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక పంచామృతాభిషేకాల కార్యక్రమం తో పాటు కార్యక్రమాలను అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ద్వాదశ జ్యోతిర్లింగాలపడిని వెలిగించారు ఈ సందర్భంగా శివ స్వాములు ప్రత్యేక భజన కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు ఎర్ర అశోక్, గురుస్వామి, బాలా చారి ,గురుస్వామిసురివి శివ , తో పాటు సిద్ధ గొని వెంకటేశం, లింగస్వామి, సైదులు గౌడ్, ఎర్ర కొండల్ గౌడ్ , ఎర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత

**గరిడేపల్లి నవభూమి** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం కాలనీలో ఇటువలే మరణించిన అప్పికట్ల సరిత కుటుంబానికి జోగు పిచ్చి రెడ్డి ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవింద్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. పొనుగోడు గ్రామ జోగు అరవింద్ రెడ్డి యువ సైన్యం వారు 5000 రూపాయల 50 కేజీ ల బియ్యం ఒక నూనె డబ్బా ను అందచేశారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ గ్రామంలో అన్ని నిరుపేద కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమం లో మలికంటి కార్తీక్,ఉపేందర్, పకిరా, నందిపాటి సైదులు, నేలపట్ల రవి, అశోక్, మెడిసినమెట్ల రాంబాబు, రఫీ, పృథ్వీ, మనోహర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

